COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 7 డిసెంబర్, 2019.

## ఆర్టీసి ఛార్జీల పెంపుదల ఉపసంహరించుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి ఛార్జీలను పెంచాలని చేసిన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ఒకవైపు ఆర్థికమాంధ్యంతోనూ మరోవైపు నిత్యావసర ధరల పెరుగుదలతోనూ ప్రజలు సతమతమవుతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజా రవాణాగా ఉన్న ఆర్టీసి ఛార్జీలు పల్లె వెలుగుకు కిలోమీటరుకు 10 పైసలు, ఇతర వాటికి కిలో మీటరుకు 20పైసలు చొప్పున పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ప్రజల ఆర్థిక పరిస్థితిని మరింత కుంగదీస్తుంది. పరోక్షంగా సరకు రవాణాలమీద కూడా భారం పెరిగి వాటి ధరలు మరింత పెరుగుతాయి.

ఆర్టీసిలో నష్టాలను పూడ్చేందుకు ప్రత్యామ్నాయాలు ఆలోచించాల్సింది పోయి ప్రజలపై భారం వేయడం సమంజసం కాదు. అందువల్ల ఆర్టీసి ఛార్జీల పెంపుదల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి